క్లుప్తంగా

రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి



ఖలీల్‌వాడి: బహుజనులు రాజ్యాధికార సాధన కోసం ఉద్యమించడమే కామ్రేడ్ మారోజు వీరన్నకు నివాళులర్పించినట్లువుతుందని, వారి ఆశయ సాధన కోసం ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ పార్టీ(బీఎల్‌పీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో మంగళవారం కామ్రేడ్ మారోజు వీరన్న 24వ వర్ధంతి సభ జరిగింది. దండి వెంకట్ మాట్లాడుతూ.. పూలే, అంబేడ్కర్, పెరియార్, మార్క్స్ ఆలోచన విధానంతో తెలంగాణలో బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్న క్రమంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడి ప్రభుత్వం చేసిన రాజకీయ హత్యలో కామ్రేడ్ మారోజు వీరన్న మృతి చెందారని తెలిపారు. బీఎల్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిగాద సిద్ధిరాములు, బహుజన కమ్యూనిస్టు పార్టీ నాయకులు పసుల వెంకన్న, కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు న్యాయవాది రమేష్ , వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు బీమా కాపీ అందజేత



ఇందల్వాయి: అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన రాజొళ్ల నారాయణ అనే రైతు మృతి చెందడంతో రైతుబీమా పథకం ద్వారా మంజూరైన రూ.5 లక్షల కాపీని ఏఈవో సతీష్ మృతుడి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఉప సర్పంచ్ రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, గంగాధర్, అష్రఫ్, రాజేందర్ రెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రభుత్వం గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాన్ని ఉచితంగా నిర్వహిస్తోందని, ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జరుపుల లతా కన్నీరాం సూచించారు. మంగళవారం కులాస్‌పూర్ తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా లతా కన్నీరాం మాట్లాడుతూ.. గ్రామంలో 18 ఏళ్లు పైబడిన వారందరూ శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి రీడింగ్, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఉచితంగా అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఐదు రోజులపాటు శిబిరం కొనసాగుతుందన్నారు. ఉపసర్పంచి బాలు నాయక్, పంచాయతీ కార్యదర్శి చైతన్య కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి



సిరికొండ: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని ఏవో వెంకటేష్, డీలర్లకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎరువులు, పురుగు మందుల డీలర్లకు పోలీసు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ.. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదును ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఎస్సై బాల్‌సింగ్, డీలర్లు పాల్గొన్నారు.

వాటర్ లీకేజీతో వాహనదారులకు తిప్పలు



ఎడపల్లి(బోధన్) : అలీసాగర్ నుంచి నిజామాబాద్‌కు సరఫరా చేస్తున్న మంచినీటి పైపులైన్ జాన్కంపేట్ వద్ద మంగళవారం లీకేజీ అయ్యింది. మంచి నీరు రోడ్డు మీద రావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయమేర్పడింది. ఈ పైప్‌లైన్‌కు కొంత కాలంగా లీకేజీలు ఏర్పడినా అధికారులు మరమ్మతులు చేపట్టలేదు. విషయం గమనించి వాటర్ సప్లై అధికారులు నీటిని నిలిపివేశారు. దీంతో నిజామాబాద్ నగరానికి నీటి సరఫరా జరుగుతుందా లేదా అనే సందిగ్ధత నెలకొంది.

నిబంధనలు బేఖాతరు

- ఇష్టారాజ్యంగా అపార్టుమెంట్ల నిర్మాణం
- పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు



ఎలాంటి సెట్‌బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న నగరంలోని ఓ అపార్టుమెంట్

నిజామాబాద్‌నాగారం: నగరంలో కనీస నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా అపార్టుమెంట్ల నిర్మాణం చేస్తున్నారు. నగరంలోని 54వ డివిజన్ మాలపల్లి ప్రాంతంలో ముజాహిద్‌నగర్‌లో అపార్టుమెంట్ల నిర్మాణం చివరి దశకు చేరుకున్నా టౌన్‌ప్లానింగ్ అధికారులు కనీసం పర్యవేక్షణ చేయకపోవడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయని అందరు చర్చించుకుంటున్నారు. కాలనీవాసులు నేరుగా ఈ నెల 21న ప్రజావాణిలో కూడా ఫిర్యాదులు చేశారు.

ఇదీ పరిస్థితి..

ముజాహిద్‌నగర్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్‌మెంట్ నిర్మాణం చేస్తున్నారు. సుమారు 200 గజాల ప్రాంతంలో ఏకంగా ఐదు అంతస్తుల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికే పనులు 80 శాతం పైగా పూర్తయ్యాయి. ఎలాంటి సెట్‌బ్యాక్ వదలకుండా నిర్మాణం కొనసాగిస్తున్నారు. అపార్ట్‌మెంట్‌లో వాహనాల పార్కింగ్‌కు స్థలం కూడా లేదని, పార్కింగ్ స్థలంలోనే ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం ఏకంగా సిమెంట్ పిల్లర్ నిర్మాణం సైతం పూర్తి చేశారు.

ముడుపులు చేతులు మారడంతో..

నగరంలో ఎక్కడ నిర్మాణం చేపట్టినా సంబంధిత ప్రాంత అధికార ప్రజాప్రతినిధికి తెలియకుండా పనులు జరగవు. ముఖ్యంగా టౌన్‌ప్లానింగ్ అధికారులకు అన్ని విషయాలు తెలుసు. అయితే ఏమీ తెలియనట్లు సైలెంట్‌గా ఉండిపోవడంతో దర్జాగా అపార్టుమెంట్ నిర్మాణం జరుగుతోంది. దీనిపై నేరుగా మున్సిపల్ కమిషనర్‌కు సైతం విన్నవించినా స్పందించడం లేదంటున్నారు. ఈ అక్రమ నిర్మాణంలో కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు, కీలక ప్రజాప్రతినిధులకు సైతం పెద్ద ఎత్తున ముడుపులు అందించడంతో అందరు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదు..

ఈ నెల 21న అక్రమ అపార్టుమెంట్ నిర్మాణంపై నేరుగా ప్రజావాణిలో ముజాహిద్‌నగర్‌కు చెందిన కాలనీవాసులు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేసి నిరసన తెలిపారు. ప్రశ్నించగా తమను భయాందోళనలకు గురి చేస్తున్నారని, చంపుతామని బెదిరిస్తున్నారని ఆవేదన చెందారు. దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే కాలనీవాసులందరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన దిగుతామని హెచ్చరించారు.

బాల్యం నుంచే ఉన్నత భావాలను అలవర్చుకోవాలి



పాటలు పాడుతున్న శిక్షణ పొందిన పిల్లలు



నారాయణరావును సన్మానిస్తున్న మఠం సభ్యులు

నిజామాబాద్ సిటీ: ప్రతి ఒక్కరూ బాల్యం నుంచే ఉన్నత భావాలను అలవర్చుకోవాలని, స్వామి వివేకానంద సాహిత్యం చదివితే బాల్యం నుంచే ఉన్నతంగా ఎదుగుతారని రామకృష్ణ మఠం సీనియర్ వాలంటీర్ ఆల్ ఇండియా రేడియో న్యూస్ రీడర్ ఆపాటి నారాయణరావు అన్నారు. నగరంలోని రామకృష్ణ విద్యానికేతన్‌లో మంగళవారం వేసవి శిక్షణ ముగింపు శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయులు బాల్యం నుండే ఉన్నత భావాలను అలవర్చుకున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకుసాగితే ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. 25 రోజుల పాటు మన సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ధ్యానం, ఆధ్యాత్మికత, భగవద్గీత, యోగా, చిత్రలేఖనం, వేదగణితం సంగీతం, తదితర అంశాలను నేర్చుకున్న బాలలను ఆయన అభినందించారు. శిబిరంలో యోగా రాంచందర్, ఎస్ఎన్ చారి, శ్రీనివాసచారి, శశిరేఖ, మాధురి, జలంధర్, ఓంప్రకాశ్, నాగరాణి, బాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాగర్జన బహిరంగ సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



ఖలీల్‌వాడి: కొత్తగూడెంలో జూన్ 4న సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో వాల్‌పోస్టర్లను పార్టీ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 నుంచి మే 15 వరకు దేశవ్యాప్తంగా బీజేపీ హఠావో దేశ్‌కు బచావో కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జూన్ 4 న కొత్తగూడెంలో నిర్వహించే బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, అతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రజా గాయకులు వందేమాతరం శ్రీనివాస్, ప్రజాకవి గోరేటి వెంకన్న ఇతర నాయకులు హాజరవుతారన్నారు. నాయకులు ఓమయ్య, రంజిత్ కుమార్, రఘురాం, ఆనంద్ పాల్గొన్నారు.

బర్ధిపూర్ చర్చిలో వార్షికోత్సవ వేడుకలు



సంబరాలు జరుపుకుంటున్న క్రైస్తవులు

డిచ్‌పల్లి: బర్ధిపూర్‌లోని సీఎస్ఐ వెస్లీ చర్చి 8వ వార్షికోత్సవాన్ని పాస్టర్ రెవరెండ్ దినకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ మోతె ప్రసాద్ హాజరై ప్రత్యేక దైవ సందేశం అందించారు. వేడుకల్లో భాగంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం చర్చిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. రెవరెండ్ జి.మాణిక్యం, బి.థామస్, సంఘ పెద్దలు ఎస్.పద్మారావు, ఎస్.దేవరాజ్, ఎం.ప్రకాశం, జి.ఇందిర, డి.విజయ, ఎం.సుజాతమ్మ, ఎస్.ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

జీలుగ విత్తనాల పంపిణీ



సిరికొండ: గడ్కోల్‌లో జీలుగ విత్తనాలను హొన్నాజీపేట్ సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఏవో వెంకటేష్, సర్పంచ్ దేవాగౌడ్, డైరెక్టర్ గంగారెడ్డి, సీఈవో గంగనర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో..



ధర్పల్లి: ధర్పల్లి సొసైటీ పరిధిలోని రైతులకు మంగళవారం జీలుగ విత్తనాలను సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, ఏవో ప్రవీణ్ కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజ్ పాల్ రెడ్డి, హనుమంతు రెడ్డి, మహమ్మద్ నజీర్, రాము తదితరులున్నారు.

30వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె



డిచ్‌పల్లిలో సమ్మె చేస్తున్న ఐకేపీ వీవోఏలు

డిచ్‌పల్లి: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 30వ రోజుకు చేరుకుంది. డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో టెంటు వేసుకుని వీవోఏలు సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీవోఏలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మహిళా సభ్యులకు అభయహస్తం డబ్బులను తిరిగి ఇప్పించాలన్నారు.

సిరికొండలో..



సిరికొండలో నినాదాలు చేస్తున్న వీవోఏలు

సిరికొండ: తమ సమస్యల పరిష్కారం కోసం వీవోఏలు చేపట్టిన సమ్మె సిరికొండలో మంగళవారానికి 30వ రోజుకు చేరింది. మండలాధ్యక్షుడు మూన్‌సింగ్, లక్ష్మీ, శ్యామల, రాధ, సునీత, రాజేశ్వర్, రాకేష్ పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్(ఒకటో డివిజన్)లో మంగళవారం ఘనంగ బోనాల పండుగ నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనమెత్తి ఇటీవల నూతనంగా నిర్మించిన పోచమ్మ సహిత బేడిలమ్మ మందిరానికి వచ్చి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో పిల్లల నుంచి మొదలుకుని వృద్ధుల వరకు బోనాల పండగలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కోర్వ లలిత, సాలుగారి మోహన్ పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



డిచ్‌పల్లిలో పాలాభిషేకం చేస్తున్న జేపీఎస్‌లు

డిచ్‌పల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్ ప్రక్రియను ప్రారంభించాలని సీఎం కేసీఆర్ ఆదేశించడం హర్షణీయమని డిచ్‌పల్లి మండల జేపీఎస్‌లు ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్, ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ల చిత్రపటాలకు జేపీఎస్‌లు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుని జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి



ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ధర్పల్లి: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని కులాల వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తన నివాసంలో ధర్పల్లి మండలం రామడుగు శ్రీ కృష్ణ యాదవ సంఘం నిర్మాణానికి రూ.12 లక్షల విలువగల ఎస్డీఎఫ్ ప్రొసీడింగ్ పత్రాన్ని సంఘం సభ్యులకు అందజేశారు. ఇప్పటివరకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎస్డీఎఫ్, సీడీపీ నిధుల నుంచి రూ.42 కోట్లతో కమ్యూనిటీ భవనాలు నిర్మించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్ యాదవ్, వైస్ ఎంపీపీ నవీన్, యాదవ సంఘం సభ్యులున్నారు.

కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడండి

- ఎమ్మెల్యేకు ఘన్‌పూర్ గ్రామస్తుల వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఘన్‌పూర్ వీడీసీ సభ్యులు

డిచ్‌పల్లి: ఘన్‌పూర్ శివారులోని సర్వే నెంబరు–349లో గల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని గ్రామాభివృద్ధి కమిటీ(వీడీసీ) సభ్యులు కోరారు. ఈ మేరకు మంగళవారం వీడీసీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ముల్లంగి(బి) గ్రామానికి చెందిన కొందరు ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ భూమి ఘన్‌పూర్ గ్రామానికి చెందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రభుత్వ భూమిని గ్రామప్రజల అవసరాల కోసం వాడటానికి కేటాయించాలని విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు శక్కరికొండ కృష్ణ, నాయకులు రామకృష్ణ, సతీష్ రెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

కూలి డబ్బులు చెల్లించాలని ఆందోళన



ఇందల్వాయి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కూలీలు

ఇందల్వాయి: కష్టపడి పనిచేసిన డబ్బులు సకాలంలో చెల్లించడం లేదని ఇందల్వాయి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు ఇందల్వాయి మండల పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేశారు. పనికి రాని వారిని కూడా హాజరైనట్లు చూపి కూలి డబ్బులు చెల్లిస్తున్నారని, ఉపాధి హామీలో అవకతవకలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ని విధుల నుంచి తప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఎంపీడీవో సెలవులపై వెళ్లడంతో ఏపీవో పోశెట్టి కూలీలతో చర్చించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. కూలి డబ్బుల ఆలస్యంపై విచారణ చేసి డబ్బులు అందేలా చర్యలు తీసుకుంటామని, ఫీల్డ్ అసిస్టెంట్ పనితీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని కూలీలకు చెప్పారు. సుమారు రెండు గంటల అనంతరం కూలీలు తమ ఆందోళనను విరమించారు.

సమాచారం..

నేడు పలు ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్

నిజామాబాద్‌నాగారం: మాలపల్లి వద్ద ఫీడర్ పైపులైనుకు ఏర్పడిన లీకేజీ కారణంగా బుధవారం ఉదయం తాగు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ చిత్ర మిశ్రా తెలిపారు. నాగారం, ఇంద్రపూర్, వినాయక్ నగర్, గోల్ హనుమన్, ఎల్లమ్మ గుట్ట, సుభాష్‌నగర్, నాందేవ్‌వాడ, గంగస్థాన్, హమాల్వాడి, దుబ్బ, గౌతం నగర్, కంఠేశ్వర్, చంద్రశేఖర్ కాలనీ, ఎల్లమ్మగుట్ట, పోచమ్మగల్లీ, గోల్ హనుమాన్, అర్సపల్లి, మాలపల్లి, అహ్మద్‌పుర కాలనీ, హబీబ్ నగర్ ప్రాంతాల్లో నీళ్లు రావని వెల్లడించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నవీపేట: ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రావుచందర్ ఆధ్వర్యంలో మండల స్థాయి నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేకల సాయిరాం ఎన్నికయ్యారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,450	వెండి (కిలో)	75,800
22 క్యారెట్స్	57,581	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	క్యాప్సికం	30	50
బెండకాయ	25	50	గాజరుగడ్డ	25	40
బీరకాయ	35	60	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	20	40	దోసకాయ	20	40
చిక్కుడుకాయ	70	90	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిగడ్డ	12	24
వంకాయ	40	60	గోబిపువ్వు	35	60
పాలకూర	60	80	బీట్‌రూట్	20	40
మెంతికూర	80	100	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	40	60	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సింగ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ది కేరళ స్టోరీ (తెలుగు) 10.40, 10.35 బిచ్చగాడు2 - 1.25, 7.40 అన్నీ మంచి శకునములే - 4.30
స్క్రీన్-2	ఫాస్ట్ ఎక్స్(తెలుగు-3డీ) 10.50 కస్టడీ - 1.35,10.35 ; సింహాద్రి - 4.30 అన్నీ మంచి శకునములే-7.40
స్క్రీన్-3	ది కేరళ స్టోరీ (తెలుగు) 1.30, 4.30, 7.35 ; ఫాస్ట్ ఎక్స్(తెలుగు-3డీ) 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫాస్ట్ ఎక్స్ (ఇంగ్లీష్- 3డీ) 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	ఫాస్ట్ ఎక్స్ (తెలుగు) 9.15, 12.15 గార్డియన్స్ ఆఫ్ (ఇంగ్లీష్-3డీ) 3.15 సింహాద్రి - 6.30 ది కేరళ స్టోరీ(హిందీ)-9.45
స్క్రీన్-3	ది కేరళ స్టోరీ (తెలుగు) 10.00, 7.10 ది కేరళ స్టోరీ (హిందీ) 1.00 బిచ్చగాడు2 - 4.00, 10.15
స్క్రీన్-4	కస్టడీ -12.25, 6.50 అన్నీ మంచి శకునములే - 3.35, 10.00
దేవి	బిచ్చగాడు2
నటరాజ్	ఫాస్ట్ ఎక్స్ (తెలుగు)
లలితామహల్	సింహాద్రి
విజయ్	విరూపాక్ష